నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 15 జనవరి 2024 పేజీలు 8
పల్నాడు జిల్లా



# పల్నాటి అభివృద్ధిని విశ్వవ్యాప్తం చాటాలి

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

- పల్నాడు ప్రజల గుండెల్లో కాసు కుటుంబం
- విద్యా,వైద్య, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి
- కులతత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి
- సామాజిక సమతుల్యంతోనే రాజకీయ పదవులు
- అధికారం అంటే బరువు బాధ్యత
- వైయస్ జగన్ సహకారంతో రూ.3471 అభివృద్ధి
- ఎన్ ఆర్ జ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కాసు ఉద్వేగ భరిత ప్రసంగం

సజ్జత్ అన్న కుళ్ళు సర్పంచులు నాగులేటి నీళ్ళు నాపరాళ్ళు.. 900 ఏళ్ల నాటి పల్నాటి భౌగోళిక స్వరూపాన్ని తన ఆశ కవితతో చిత్రిక పట్టిన శ్రీనాధుని మహాకవి పద్య కవితను తిరగ రాశామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు. పల్నాడులో విద్యనభ్యసించి వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న వారికి పల్నాడు అభివృద్ధిని తెలియజేసి అభివృద్ధిని విశ్వవ్యాప్తం చేయాలన్న సంకల్పంతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో గత పాలనకు నేటి పాలనకు, గతంలో పలనాడు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది అనే అంశాలపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో సజ్జన్నం పోయి వరి అన్నం వచ్చింది. కృష్ణవేణమ్మ స్పర్శతో పల్నాడు ప్రాంతం పులకించిపోయింది. పండించుకునే పరిస్థితి వచ్చింది. సస్యశ్యామలమైన పల్నాడు ప్రాంతం పత్తి మిర్చి లాంటి వాణిజ్య పంటలను పండించి ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునే స్థాయికి చేరింది. అయినా అనేక సమస్యలు ఇంకా ఉన్నాయి. 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఇంకా అనేక రంగాల్లో వెనుకబడి ఉంది. ఈ నేపథ్యంలో 2019లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి పల్నాడు ప్రజల గుండెల్లో స్థానం ఇచ్చారు. ఏ విధంగా అయినా వారి రుణం తీర్చుకోవాలని సంకల్పించాను. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని రూ.3471 కోట్ల తో అభివృద్ధి చేశాను. విద్యా వైద్యం పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి సాధించాం. ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది. నియోజకవర్గం చుట్టూ సిమెంట్ పరిశ్రమలు రానున్నాయి. వాటి రాకతోనిరుద్యోగ సమస్య కూడా తీరుతుంది.ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రభుత్వానికి రెవెన్యూ రావడంతో పాటుగా, వ్యాపార సంస్థలు కూడా అభివృద్ధి చెందుతాయి. అభివృద్ధి జరుగుతున్న ఈ తరుణంలో కొందరు కులతత్వాన్ని రెచ్చగొడుతున్నారు. కులాలు కులాలు అంటూ ఎప్పుడు మిగతా 3వ పేజీలో





# ఊరంతా సంక్రాంతి

- పిల్లాపాపలతో కలకలలాడిన లోగిల్లు
- రంగవల్లులతో సోబిలుతున్న ఇంటి ముంగిళ్ళు
- చిన్న గ్రామంలో సైతం ముగ్గుల పోటీలు
- పార్టీల వారీగా ఆత్మీయ సమ్మేళనం

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సంక్రాంతి శోభతో తెలుగు లోగిల్లు కళకళలాడాయి... వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బందు వర్గంతో ప్రతి కుటుంబం పిల్ల పాపలతో కలకలలాడాయి. ఏడాదిలో అనేక పండగలు నిర్వహిస్తున్నా సంక్రాంతి కున్న ప్రత్యేకత వేరు. మూడు రోజులపాటు తెలుగులో గిల్లు కళకళలాడే విధంగా నిర్వహించే ఈ పండుగ తెలుగు కుటుంబాలకు ప్రత్యేకమైనది. అనేక ప్రాంతాలలో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఇదిలా ఉండగా, మాచవరం మండలం రేగుల గడ్డలో నేటి దినపత్రిక సూర్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలా కట్టుకున్నాయి. 300 కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో గ్రామస్తులందరూ పాల్గొనడం విశేషం. మాచవరం మండల మిగతా 3వ పేజీలో



## భృగుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి మండలం, భృగుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998– 99 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆనాడు పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను, విద్యార్థులు ఘనంగా సన్మానించుకుని ఆనాటి బాల్య మధుర స్మృతులను నెమరు వేసుకొని పాఠశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు గడిపారు. 25 సంవత్సరాల క్రితం తాము చదువుకున్న పాఠశాలలో ,తమకు చదువు నేర్పిన గురువులతో రోజంతా సందడిగా గడిపారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని కార్యక్రమ నిర్వాహకులు జక్కా నరసింహారావు, మేకల అంకమ్మరావు, అద్దంకి వీరాచారి,పేరం శ్యామ్ కుమార్ కుంభా శ్రీను, జైనలాబుద్దీన్, షేక్ అన్సారీ,పి.సుధాకర్, ఇ.అన్నపూర్ణ, జి. నాగలక్ష్మీ, నానబాల శివమ్మ, కుంభా పద్మ, ఈవూరి తిరుపతిరెడ్డి, కె.వెంకటప్పారెడ్డి తెలిపారు.

## రెడ్డిగూడెం, పెద నెమలిపురి గ్రామలలో "దేశం" తీర్థం పుచ్చుకున్న వైకాపా కార్యకర్తలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన షైక్ నిమ్మకాయల అల్లబక్షు, ఉప్పలపాటి షైక్ నాగులమేరా, పటాన్ వలి ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని, కన్నా లక్ష్మీనారాయణ హృదయపూర్వకంగా ఆహ్వానించారు. పటాన్ అలీ ఖాన్, షేక్ అల్లా బక్షు, షేక్ దాదా పీర్, కాసిం సైదా ఎస్డి, షేక్ ఆదం వలి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పెద్ది రాజు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం రాజుపాలెం మండలం, నెమలిపురి గ్రామం నుంచి గంగవరపు రామా లక్ష్మణ, గుత్తా వెంకట్రావు, వర్ల శ్రీనివాసరావు, నరసింహారావు, వెంకయ్య, నల్లజర్ల నరసింహారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. బత్తుల వెంకటేశ్వరరావు,బత్తుల సైదారావు, బత్తుల కొండలరావు,బండారు రాజు, ఈర్ల శ్రీనివాసరావు,చొప్పరపు గోవిందరాజు,బత్తుల వెంకట్రావు, దూదేకుల చిన్న కాశం సైదా,చిట్యాల చిన్న కాశీం సైదా,ఈర్ల వెంకటేశ్వరరావు, తాటికొండ వెంకటరావు,తాటికొండ తిరుపతయ్య,బత్తుల సాంబశివరావు, పగిడి ముక్కల శ్రీనివాసరావు,వల్లెపు రమేష్ బాబు, బత్తుల వంశీ, బత్తుల గోపీచంద్, తమ్మిశెట్టి పెద్దిరాజు పార్టీలో చేరగా, వీరిని తెలుగుదేశం పార్టీ కండువా కప్పి హృదయపూర్వకంగా కన్నా లక్ష్మీనారాయణ ఆహ్వానించారు.

## ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివెరియాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పట్టణ, పల్లెల్లో భోగి మంటల వెలుగులు, భోగ భాగ్యాలతో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివెరియాలి జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. "భోగి" పండగ సందర్భంగా ఆదివారం పార్టీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి రాజుల కాలనీ లో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతేడాది చేదు జ్ఞాపకాలు, ప్రజల కష్టాలు, బాధలు భోగి మంటల్లో కలిసిపోయి కొత్త ఆనందాలు, సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్, ఆయన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చిన్నారులు, మహిళల నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

నూజెండ్ల, మేజర్‌న్యూస్



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈఓపి ఆర్డి రవికుమార్ అన్నారు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత భారత్ సంకల్పయాత్ర మండలంలోని పమిడిపాడు, ముతరా జుపాలెం గ్రామాలలో ఆదివారం నిర్వహించారు. ఈ సంకల్ప యాత్రకు ముఖ్యఅతిథిగా ఈఓపిఆర్డి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు మరింత చేరువగా సమకూర్చాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ సంకల్ప యాత్రకు మోదీ శ్రీకారం చుట్టారని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఆయుష్మాన్ భారత్ పథకం తోడ్పాటునిస్తుందని దీని ద్వారా 5 లక్షల వరకు ఉచిత చికిత్సలు పొందవచ్చు అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం క్రింద పీఎం కిసాన్ పథకం దోహదపడుతుందన్నారు. విశ్వకర్మ యోజన పథకాన్ని చేతివృత్తుల వారందరూ వినియోగించుకో వాలని సూచించారు. 18 రకాల సాంప్రదాయ వృత్తుల వారికి అతి తక్కువ వడ్డీకే రుణాలు మం జూరు చేయడం జరుగుతుందని, చేతివృత్తుల వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతుందని శిక్షణ సమయంలో 500 రూపా యలు ఆర్థిక సహాయం కూడా అందిస్తామని తెలిపారు. అనంతరం వికసిత భారత్ క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో వైద్యాధికారి వైదబేగం, పంచాయతీ కార్యదర్శులు హాసన్ పిరా,వెం కటరావు, జిలాని స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, బిజెపి మండల అధ్య క్షులు పగ డాల లక్ష్మీనారాయణ, పమిడిపాడు సర్పంచి శ్రీనివాసరావు, బత్తుల బాబు, ఆయాశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా రమేష్ జన్మదినోత్సవం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

సీనియర్ పాత్రికేయులు ప్రజాశక్తి మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఉప్పుతోళ్ల రమేష్ జన్మదినోత్సవ కార్యక్రమం మాచర్ల పట్టణంలో ఆదివారం పాత్రికేయుల నడుమ ఘనంగా జరిగింది. ముందుగా పాత్రికేయులు రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు ఏర్పాటు చేసిన కేకును రమేష్ కట్ చేశారు. కార్యక్రమంలో మీడియా మిత్రులు గాడిపర్తి శ్రీనివాసరావు, బాలబోయిన పాపారావు, పఠాన్ జాన్ ఖాన్, ఉప్పు ప్రసాద్, ఓరుగంటి చెన్నకేశవరావు, ఇల్లూరి పుల్లారెడ్డి, బూతుకూరి రామచంద్రారెడ్డి, గాజుల ముక్కంటి, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## ఉచిత అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమని స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ధరియవలి ఆదివారం జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ను సందర్శించి పేదలకు హారాన్ని అందజేశారు నిత్యం వందలాదిమంది పేదల ఆకలి తీరుస్తోందినారు. మన ఊరు.. మన రాజేష్... విజయీభవా... అంటూ చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజానీకం నినదిస్తోంది. ఆదివారం భోజన క్యాంటీన్ వద్ద 28వ వార్డు వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని ఖాన్ పాల్గొన్నారు.

## సిమెంట్ కోట్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ గా మన్నం కృష్ణకుమార్



వినుకొండ, మేజర్‌న్యూస్

స్థానిక వెల్లటూరు రోడ్డు నందు గల అసోసియేషన్ బిల్డింగ్ నందు సిమెంట్ షాపులో వారందరూ కలిసి సమావేశమై సభ్యులందరూ ఏకగ్రీవంగా 2024 సంవత్సరానికి నూతన కమిటీని మరియు అధ్యక్షులుగా మనం కృష్ణ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశము నందు సిమెంట్ సంబంధించిన పలు అంశాలు చర్చించడం జరిగింది అనంతరం కృష్ణకుమారును దుశ్యాలవలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులుగా సాదినేని శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా జరిగే మస్తాన్ రావు కోశాధికారిగా గర్రె అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు గంధం శ్రీనివాసరెడ్డి జాయింట్ సెక్రెటరీ వీరు సభ్యులుగా కొనసాగుతారని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు

## హాస్పటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించిన జాన్ సైదా

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్



స్థానిక మార్కండేయ నగర్ లో నివాసముండే రవి నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి ఆదివారం జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ భాషా మేస్త్రి , మాజి మున్సిపల్ ప్రతిపక్ష నేత అబ్దుల్ రావుఫ్ , సుభాని, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# భోగి మంటల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాల ప్రతులు దగ్ధం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ మంత్రి, కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు సత్తెనపల్లి పట్టణం లోని రఘురామ నగర్‌లో ఆదివారం "భోగి" వినూ త్నంగా నిర్వహించారు.ఎపి రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక, ప్రజా వ్యతి రేక నిర్ణయాల జీవో ప్రతులు భోగి మంటల్లో దగ్ధం చేసారు. కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి నియోజక వర్గం ప్రజలకు భోగి , సంక్రాంతి, కనుమ, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నవ రత్నాలతో ప్రజల నెత్తిన భారం మోపి నట్టేట ముంచిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే సమయం ఆసన్నమైందని, 85% నవరత్న పథకాలు విఫలమ య్యాని, అబద్ధపు ప్రచారాలు, బూట కపు హామీలుమోసపూరిత చర్య లు, అన్నీ వెరసి అక్రమ సంపాదనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధ్వంసం పూరితం గా, అరాచక పాలన నేటి వరకు సాగిందని ఇంక బైబై వైసిపి చెప్పా లని కన్నా లక్ష్మీనారా యణ నియో జకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ భోగి పండుగ కార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుది దశకు చేరిన ఇంచార్జిల మార్పు వ్యవహారం

**అమరావతి, మేజర్ న్యూస్:** వైసీపీ ఇంఛార్జీల మార్పు వ్యవహారం తుది దశకు చేరుకుంది. మరో 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంఛార్జీలను మార్చేసి ఫైనల్ లిస్ట్ ను ప్రకటించేందుకు వైసీపీ అధిష్టానం కసరత్తును వేగవంతం చేసింది. ఇప్పటికే 50 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించారు. మొదటి జాబితాలో 11మంది అభ్యర్థుల పేర్లను, రెండో జాబితాలో 24 మంది అభ్యర్థుల పేర్లను, మూడో జాబితాలో 15మంది అభ్యర్థుల పేర్లను మార్పుతో ప్రకటించింది వైసీపీ అధిష్టానం. టికెట్ దక్కని నేతలు, స్థానం మారిన నేతలు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారు. తొలి మూడు జాబితాల్లో పేర్లు లేని నేతలు నాలుగో జాబితాలో అయినా తమ పేర్లు ఉంటాయని గంపెడాశలు పెట్టుకున్నారు. ఇక సంక్రాంతి తర్వాత పూర్తి స్థాయిలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది వైసీపీ అధిష్టానం. ఈ నెల 17న లేదా 18న నాలుగో జాబితాను రిలీజ్ చేసే అవకాశం ఉంది. సర్వేల నివేదికల ద్వారా మరో 8 నియోజకవర్గాల్లో మార్పులు చేస్తూ నాలుగో జాబితాను రిలీజ్ చేయబోతున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మార్కాపూరం(నాగార్జున రెడ్డి), గిద్దలూరు(అన్నా రాంబాబు), తిరువూరు(రక్షణ నిధి), గంగాధర నెల్లూరు (నారాయణ స్వామి), యలమంచిలి (కన్నా బాబు రాజు), సూళ్లూరుపేట (సంజీవయ్య), నందికొట్కూరు (తొగూరు ఆర్థర్), సింగనమల (జొన్నలగడ్డ పద్మావతి) నియోజకవర్గాల్లో ఇంఛార్జ్ లను మార్చబోతున్నట్లుగా తెలుస్తోంది. మార్కాపురంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి కాకుండా జంకె వెంకట రెడ్డికి టికెట్ ఇవ్వాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. తిరువూరులో రక్షణ నిధిని కాదని టీడీపీ నుంచి చేరిన స్వామి దాస్ కు టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యలమంచిలిలో కన్నబాబు రాజును తప్పించి గుడివాడ అమర్నాథ్ ను బరిలో దింపే ఛాన్స్ ఉంది. ఇదే చివరి జాబితా అని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. మిగిలిన వారంతా యధావిధిగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రవి శంకర్ రెడ్డి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పల్నాడు జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి భోగి,సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలిపారు.భోగి, సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులను, సంతోషాలను నింపాలని జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా తెలిపారు. పల్నాడు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు ప్రజలకు జిల్లా ఎస్పీ గారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసినారు. భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందించాలని, సంక్రాంతి పండుగను సుహృద్భావ వాతావరణంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మేల వింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన క్రాంతులను, సంతోషాలను నింపాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు దుర్మరణం



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం గుండ్లపల్లి కి చెందిన ట్రాఫిక్ హొంగార్డ్ సాయిబాబు డ్యూటీ నిమిత్తం నరసరావుపేటకు వస్తూ ఉండగా దారి మధ్యలో నకరికల్లు హైవేపై ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వస్తుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## నిలిచిపోయిన మాచర్ల - గుంటూరు ప్యాసింజర్ రైలు

**దాచేపల్లి మేజర్ న్యూస్:** మరమత్తుల కారణంగా మాచర్ల- గుంటూరు ప్యాసింజర్ రైలు ఆదివారం సాయంత్రం నిలిచిపోయింది. సాయంత్రం 4.30 నిమిషాలకు బయలుదేరాల్సిన రైలు ఇంజన్లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో నిలిచిపోయింది. స్టేషన్ మాస్టర్ ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. నడికుడి నుంచి మరో ఇంజన్ ఏర్పాటుచేసి ప్యాసింజర్ రైలును 6 గంటలకు ప్రయాణికులతో గుంటూరుకు బయలుదేరింది. పండుగ సమయం కావటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## ఊరంతా సంక్రాంతి

(మొదటి పేజీ తరువాయి)




జక్కుల కృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీల లో గెలుపొందిన విజేతలకు సూర్య దినపత్రిక మేనేజర్ పువ్వాడ అమర శివ ప్రసాద్, ధనలక్ష్మి దంపతులు, బ్యూరో ఇన్చార్జ్ బలుగూరి నరసింహారావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు అంకారావు, మండాది కనకయ్య, ఈ శ్రీనివాసరావు, బలగాని నాగేశ్వరరావు, పిన్ని పోయిన కాసులు, కలగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్ నందు గల నగర పాలక సంస్థ క్రీడా ప్రాంగణం నందు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా నేడు భోగి పండుగని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమంలో పాల్గొని భోగి మంటలు వేసి, చిన్నారులకు భోగి పళ్లు పోసి, సాంప్రదాయ గంగిరెద్దులు, డప్పువాయిద్యాలలో పాల్గొని, ప్రజలను ఉత్సాహ పరుస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు విడదల రజిని, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ, గుంటూరు నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు, గుంటూరు జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాలరెడ్డి, ఎమ్మెల్యే లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్ ,మహమ్మద్ ముస్తఫా, ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ లక్ష్మి శివజ్యోతి,డిప్యూటీ కమిషనర్లు,వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# పల్నాటి అభివృద్ధిని.. విశ్వవ్యాప్తం చాటాలి







(మొదటి పేజీ తరువాయి)

తన్నుకు చావటమేనా..? కుల రక్కసిని కూకటి వేళ్లతో కూల్చివేయాలి. వైసీపీ ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి అన్ని రంగాలలో సామాజిక సమతుల్యతను పాటించింది. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు అభివృద్ధి పథకాలు చేపడుతున్నాం. నాడు నేడు కింద విద్యాలయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలు, ఇంటింటికి కులాయినీరు ఇలాంటి చర్యలు తీసుకుంటున్నాం. పల్నాడు విద్యాపరంగా అభివృద్ధి చేయాలి అంటే అనేక కళాశాలలు రావాల్సిన అవసరం ఉంది. ముందుగా మెడికల్ కళాశాల నిర్మాణం తోటే అభివృద్ధి వీచికలు ప్రారంభమయ్యాయి. గురజాలలో వ్యవసాయ విద్యాలయం, డిగ్రీ కళాశాల, దాచేపల్లి లో ఇంజనీరింగ్ కళాశాల తీసుకురావాల్సిన అవసరం ఉంది. రానున్న ఐదేళ్లలో అభివృద్ధిలో దిగునీకృతం చేస్తామని తెలిపారు. దీనికి మీ సహకారం అవసరమన్నారు. మీ సూచనలతో నియోజకవర్గ మేనిఫెస్టోను తయారుచేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. రానున్న ఐదేళ్లు పల్నాడు ను మరింత అభివృద్ధి పదం చేయడానికి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని, నియోజకవర్గంలో నన్ను దీవించాలని కోరారు. పల్నాడులో జరిగిన జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను జరిగిన అభివృద్ధిని విశ్వవ్యాప్తంగా ఉన్న పల్నాడు ప్రజలు అక్కడి ప్రజలకు తెలియజేసి పల్నాడు ప్రగతిని విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది ఉద్యోగులు వ్యాపారులు పల్నాడు లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోయామని మన ప్రాంత అభివృద్ధిని ఇతర ప్రాంతాల్లో తెలియజేసే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి హామీ ఇచ్చారు. సభలో అనేకమంది ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైసిపి నేతలు కూడా మన ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధిపై తెలియజేయాలని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సూచించిన విధంగా అక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## ఎన్ఎస్పీలో సంక్రాంతి సంబరాలు



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని ఎన్ఎస్పి గ్రౌండ్ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య ఉభయ వేదాన్త ప్రవర్తకాచార్య పద్మభూషణ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు , వారి సతీమణి గోనుగుంట్ల లీలావతి లు మాట్లాడుతూ ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని వినుకొండలో ఏర్పాటు చేయడం ఆనందదాయకమని నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి ఇటువంటి దైవ కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు దంపతులు ఇరువురిని స్వామీజీలు ఆశీర్వదించి అభినందనలు తెలిపారు కార్యక్రమంలో టీడీపి నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



గురజాల, మేజర్‌న్యూస్

నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాసరావు, గురజాల పట్టణ సిఐ టీ.బాలకృష్ణ ఆదివారం వారి కార్యాలయాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ వినూత్న వార్త కథనాలు అందించడంలో నేటి దినపత్రిక సూర్యకు ప్రత్యేక స్థానం ఉందని, బడుగు బలహీన వర్గాలు ఉన్నతికి పాటుబడుతున్న ఇలాంటి పత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాల్సిన అవసరం ఉందని, సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్న నేటి దినపత్రిక సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఐ బాలకృష్ణ మాట్లాడుతూ వినూత్న వార్త కథనాలను సామాజిక కోణంలో చూపిస్తున్న 'సూర్య' పత్రిక యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఆవిష్కరించిన వారిలో నేటి దినపత్రిక సూర్య విలేకరి జూలూరి భాస్కర్, గురజాల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం, నాగుల్ మీరా, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసరావు మణిదీప్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## మండల కాపు నాయకుడిగా వీరాంజనేయులు



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల మండల కాపు సంఘం నేతగా గోలి గోలి గ్రామానికి చెందిన కోరే వీరాంజనేయులు నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు అమ్మ శ్రీనివాసులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ మండలంలో అందరిని కలుపుకొని కాపు సంఘం నాయకులు తో కలిసి కట్టుగా పని చేస్తానని తెలిపారు, ఈ పదవి రావటానికి కృషిచేసిన మాచర్ల నియోజకవర్గం అధ్యక్షుడు పసుపులేటి బ్రహ్మానాయుడు కి , మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి సోయగం.. ముగ్గులతో ఆరంభం.. భోగి మంటలతో తేజోమయం



రెంటచింతల, మేజర్‌న్యూస్

భోగ భాగ్యాల భోగి పండుగను మండలంలో ప్రజ లు ఉత్సాహంగా జరుపుకున్నారు. దక్షిణా యనం లో పడిన కష్టాలు,బాధలు తొలగిపోవా లంటూ అగ్ని దేవుడికి భోగిమంట సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాల ను ప్రసాదించాలని కోరుకోవడం పరమార్థమే భోగి పండుగ విశిష్టత.తెల్లవారుజామునే మం గళ స్నానాలా చరించి సంప్రదాయ బద్ధంగా ఇళ్ళ లోగిళ్ళ ముందు భోగి మంటలు వేశారు. ఏడాదం తా భోగభాగ్యాలు అందించాలని కోరు కుంటూ వేసిన భోగి మంటలు చుట్టూ చేరి పిల్లలు,పెద్దలు సందడి చేశారు.తెల్లవారుజామున హరిదాసుల సంకీర్తనలు,గంగిరెద్దుల ఆటలు, యువతులు ఇంటి ముందు రంగవల్లుల తీర్చిదిద్దుటలతో పల్లెల్లో పండుగ కోలాహలం మొదలైంది.ఇళ్ళ ముందు మహిళలు రంగురం గుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అందంగా అలంకరించడంతో సంక్రాంతి శోభ వెల్లివిరిసిం ది.ఇంటింటా ముగ్గులతో లోగిళ్ళు కళకళలాడా యి.భోగి రోజున ప్రత్యేక ఘట్టమైన భోగి పండ్ల పేరంటంలో భాగంగా చిన్నారుల తలలపై రేగు పళ్ళు,పువ్వులు పోసి దీవించి పెద్దలు మురి శారు.పండుగ వేళ సంప్రదాయ వస్త్రాలంకరణ లో ఆడపడుచులు మెరిశారు. పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.కాగా భోగి రోజున రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని పురాణ పండితుల ఉవాచ మేరకు స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణో త్సవం వైభవంగా జరిగింది. వేదమంతో శ్చార ణలు,మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిగిన పరిణయ కార్యక్రమాన్ని భక్తులు కనులారా వీక్షించి పరవశులయ్యారు.

# వైసీపీ నుండి 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

వినుకొండ, మేజర్‌న్యూస్



పట్టణంలోని 2 వార్డ్ లో అధికార పార్టీ వైస్సార్ చెందిన 50 కుటుంబాలు జి.వి.ఆంజనేయులు సమక్షములో తెలుగుదేశం పార్టీ లో చేరారు. భోగి పండుగ నాడు వినుకొండ పట్టణం లో సీతయ్య నగర్ కి చెందిన అధికార వైసిపి షేక్ పుల్లయ్య సాహెబ్, మీరయ్య, బాల హుస్సేన్ పీరా, బుజ్జి హుస్సేన్ పేరా, షేక్ నాగుల్ మేర, చిన్న శివనాగుల్ మేర, హుస్సేన్ పీరా కుటుంబాలు తో పాటు మొత్తం 50 కుటుంబాలు వినుకొండ పట్టణం లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జీ.వి. ఆంజనేయులు గారు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వా నించినారు. జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ రెడ్డి సైకో పాలనకు చరమ గీతం పాడేందుకు జనసేన-టీడీపి సంయుక్తంగా సిద్ధమైందని, ఎటువంటి అభివృద్ధి జరగలేదని గత తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఈ ఐదు సంవత్సరంలో ఎటువంటి అబి.వృద్ధి కార్యక్రమాలు లేవని గ్రామాల అభివృద్ధి జరగాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారం రావాలని రానున్న ఎన్నికల్లో అరాచక వైసిపి పాల నకు తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.పార్టీలో ఈరో జు చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలోనూ వినుకొండలోను చిన్న అభివృద్ధి కూడా జరగలేదని గతంలో తెలుగు దేశం పార్టీ హ యాం లో అభివృద్ధి జరిగిందని ప్రస్తుతం ఈ వైసిపి ప్రభుత్వం లో దాచుకోవడం దోచుకోవ డమే లక్ష్యంగా ఉందని ఈ సందర్భంగా వైసీపీ పార్టీని విమర్శిం చారు. ఈరోజు తెలుగు దేశం పార్టీ లో చేరిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ ఆయు బ్ ఖాన్, పఠాన్ సుభాని ,పి.వి.సురేష్ బాబు , కౌ న్సిలర్ గంధం కోటేశ్వరరావు గంధంసుబ్బారావు ,దబ్బాల సుభాని ,గోల్డ్ కరిముల్ల ,సిధరపు ఫరిదు ,వల్లూరి మురళి కృష్ణ ,గుమ్మడి ప్రతాఫ్ పలువురు వార్డ్/పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గొట్టిముక్కల గ్రామంలోని ముగ్గుల పోటీలకు విశేష స్పందన



గురజాల, మేజర్‌న్యూస్



- ◆సంక్రాంతి ముగ్గుల పోటీలకు పోటెత్తిన మహిళలు
- ◆పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు పోటీల్లో పాల్గొన్న వైనం
- ◆వందలాది ముగ్గులను ప్రదర్శించిన పోటీదారులు
- ◆విజేతలకు బహుమతులు అందజేసిన చింతలపూడి శ్రీనివాసరావు

గురజాల మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. పిల్లలు, యువత, మహిళలు, వృద్ధులు పోటీల్లో పాల్గొని వందలాది ముగ్గులను ప్రదర్శించారు. సంక్రాంతి ఉట్టిపడేలా కొందరు ముగ్గులు వేయగా, కాన్సెప్ట్ తో కూడిన ముగ్గులను మరికొందరు వేశారు. ఇంకొందరైతే ప్రజలు ఆలోచింపజేసే రంగవల్లులను ప్రదర్శించి చూపరులను ఆకర్షించారు. ఈ సందర్భంగా మొదటి విజేతకు మిక్సర్ గ్రయిండర్, రెండవ విజేతకు సాండ్ విజ్ మేకర్, మూడవ విజేతకు కెటిల్ తో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న అందరికీ గిఫ్ట్ బాక్సులను శ్రీనివాసరావు, సర్పంచ్, తదితరులు అందజేశారు. చింతలపూడి బ్రదర్స్ వల్ల, వాళ్ళ ట్రస్ట్ తరపున గత ఏడాది నుండి గొట్టిముక్కల గ్రామంలో సందడిగా సంక్రాంతి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. ఇటీవల ఇంటింటికి చింతలపూడి కార్యక్రమంలో భాగంగా పలువురికి ఆర్థిక సాయంతో పాటు గ్రామం మొత్తానికి భోజనాలు పెట్టినట్లు గ్రామ సర్పంచ్ గుర్తు చేశారు. సమాజానికి నిత్యం సేవే చేసే చింత లపూడి శ్రీనివాసరావు రాజకీయంగా ఎదగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు సర్పంచ్ వెల్లడించారు.

# వరికెపూడిశలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి:అఖిలపక్షాల డిమాండ్






వినుకొండ మేజర్‌న్యూస్:

వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం 1670 ఓట్లు నిధులు కేటా యించి వెంటనే పనులు ప్రారంభించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఆమ్‌ఆద్మీ నాయకులు రూబెన్ అధ్యక్షతన వరికపూ డిశల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహి ంచగా ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా, కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తుండడంతో సీఎం జగన్మోహన్ రెడ్డి వరికేపుడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి నామమాత్రపు శంకుస్థాపనలు చేసి పల్నాడు ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. వరికపొడిసెల ప్రాజెక్టు పై జగన్మోహన్ రెడ్డికి చిత్తశు ద్ధి లేదని స్పష్టం చేశారు. పల్నాడు ప్రాంత ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్న చంద్రబాబు నాయుడు నాడు

### రౌండ్ టేబుల్ సమావేశంలో జీవి ఆంజనేయులు

340 కోట్లు నిధులు కేటాయించి జీవో విడుదల చేసి అటవీ అనుమతులకు కేంద్రానికి పంపడం జరిగింద న్నారు. జగన్‌రెడ్డి ఒక్క రూపాయి నిధులు కేటాయిం చకుండా జీవో విడుదల చేయకుండా 62 రోజుల క్రితం నమాత్రంగా శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని అన్నారు. వరికపొడిసెల ప్రాజెక్టు పూర్తి చేయలేకపోతే ప్రజలకు మొహం చూపనని ఎన్నికలకు ముందు చెప్పిన వినుకొండ ఎమ్మెల్యే బోల్లా బ్రహ్మనాయుడు ఈ ప్రాంత ప్రజలను మోసం చేశాడని దుయ్యబడ్డారు. వరిక పొడిసెల ప్రాజెక్ట్ అంశం లోకేష్ పాదయాత్రలో వివరించడం జరి గిందని టిడిపి అధికారంలోకి రాగానే ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని హామీ ఇస్తూ కొండ్రముట్ల వద్ద శిలాఫలకం వేయడం జరిగిందన్నారు. వరికపొ డిసెల అంశం పల్నాడు జిల్లా మేనిఫెస్టోలో పెట్టడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీన అఖిల పక్షాల ఆధ్వర్యంలో వరికపొడిసెల ప్రాంతాన్ని సంద ర్శించటం జరుగుతుందన్నారు. 1670కోట్లు నిధులు కేటాయించి జీవో విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అఖిలపక్ష రౌండ్ టేబుల్ లో నాయకులు తీర్మానం చేశారు. అనంతరం స్థానిక పల్నాడు రోడ్డులో మానవహారం గా ఏర్పడి నిరసన తెలిపారు. సమావేశంలో సిపిఎం నాయకులు కే.హనుమంత్‌రెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది సి హెచ్ ఎన్ ఎల్ మూర్తి, పిడిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు, మస్తాన్వలి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు హనుమాన్ నాయక్, సిపిఐ నాయకులు మారుతి వరప్రసాద్, శ్రీను, రాము, టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, గుంటూరు హనుమంత రావు, వెల్దుర్తికి చెందిన జలసాధన కమిటీ నాయకులు కోటయ్య, పల్నాడు శ్రీను, వెంకట రామిరెడ్డి, హనుమంతు నాయక్, బీసీ సంఘం నాయకులు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



## ఘనంగా గంజర్ల ఆదిలక్ష్మి జన్మదిన వేడుకలు

మాచర్ల, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా ఓబీసీ మహిళా మండలి అధ్యక్షులు గంజర్ల ఆదిలక్ష్మి జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ఆ సంఘం సభ్యులు, నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బర్త్ డే కేక్ ను ఆమె కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళా నాయకులు మాట్లాడుతూ గంజర్ల లక్ష్మి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నజీర్ భాష, బత్తుల విజయ, తురకా అంజమ్మ, కృష్ణకుమారి,భవాని,రమణ,హరిత, మరియమ్మ, జక్రయ్య, లక్ష్మీ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మంగ బాయ్‌ని పరామర్శించిన మంత్రి విడుదల రజిని

చిలకలూరిపేట
మేజర్ న్యూస్



చిలకలూరిపేట పట్టణం సుగాలికాలనీలోని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మంగా బాయి కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా ఆదివారం 7 వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

# కళ్యాణ మహోత్సవంలో రాజకీయ ప్రముఖులు





వినుకొండ మేజర్‌న్యూస్:



కళ్యాణ మహోత్సవం ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎన్ఎస్పీ స్థలంలో వినుకొండ చిన్న జీయర్‌స్వామి నిలయం నిర్వాహకులు భావనాసి మల్లికాప్రసాద్ దంపతుల ఆధ్వ ర్యంలో కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి శ్రీశ్రీ అహోబిల్లా రామానుజస్వామి దివ్య ఆశీస్సులతో నిర్వహించారు. శ్రీ గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవం ఈ పూజా కార్యక్రమాల్లో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సతీమణి మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు దంపతులు మరో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు దంపతులు పాల్గొని శ్రీ గోదారంగనాథ కళ్యాణంలో పాల్గొన్నారు. పూజ చేశారు. వచ్చిన భక్తులకు దంపతులకు వాయినంగా స్వామీజీ చేతుల మీదుగా అందజేశారు. భక్తులందరికీ శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు భక్తులకు బాగుండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ఈ పూజా కార్యక్రమాలు శ్రీ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో ఈ కార్యక్రమాలు చేశామని ప్రపంచ శాంతిని కోరుతూ ఈ పూజా కార్యక్రమాలు చిన్న జీయర్ స్వామి నిలయంలో ప్రతి సంవత్సరం కొనసాగుతున్నాయని అందులో భాగంగానే ఈ ధనుర్మాస పూజా కార్యక్రమాలు కూడా చేసినట్లు మల్లికా ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కళ్యాణ పూజా కార్యక్రమాలకు, వినుకొండ న్యాయవాద సంఘ అధ్యక్షులు వీరాంజనేయ చౌదరి దంపతులు కట్టా సుబ్బా రావు దంపతులు హాజరయ్యారు పట్టణానికి చెందిన మహిళా దంపతులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విజయపురి సౌత్‌లో ఘనంగా సంక్రాంతి పండుగ ప్రారంభ వేడుకలు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: మాచర్ల మండలం విజయపురి సౌత్ లో తెలుగువారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా ప్రారంభించారు. మూడు రోజుల పండుగ అయిన సంక్రాంతి పండుగలో భాగంగా మొదటి రోజు భోగి పండుగ విశేషంగా నిలుస్తుంది. ఊరు వాడ ఒక్కటై బంధుమిత్రులు ఏకమై అంబరమంత సంబరంగా జరుపుకునే తెలుగు వారి పెద్ద పండుగ. సంక్రాంతి భోగి మంటల సాక్షిగా చెడును దహనం చేసి, సంతోషాల కాంతిని ఇంటి నిండా నింపుకొని సుఖ సంతోషాలతో విజయానందాలతో ప్రతి ఒక్కరు అడుగులు ముందుకు వేయాలని జరుపుకునే పండుగ. రెండవ రోజు సూర్యుడు మకర నక్షత్రంలోకి వెళ్లిన రోజుగా దక్షిణాయన కాలం పూర్తి అయ్యి చెప్పమ్మా ఉత్తరాయణ కాలం మొదలవుతుంది. దీని ప్రత్యేకత మకర సంక్రాంతి పండుగ చేసుకుంటారు. మూడవరోజు కనుమ పండుగ గా జరుపుకుంటారు. పిండివంటలు చేసుకొని కుటుంబ సభ్యులు అంతా కలిసి భోజనం చేస్తారు. సంక్రాంతి పండుగను సంతవరపు లక్ష్మనారాయణ, నంద్యాల శేషు, నీలం బ్రహ్మాజీ వారి కుటుంబ సభ్యులు భోగి పండుగతో ప్రారంభించారు.

## సంక్రాంతి ప్రతి ఇంటా సిరులు నింపాలి

### జిల్లావ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్:

సంక్రాంతి ప్రతి ఇంటా సిరులు నింపాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు శేరెడ్డి గోపిరెడ్డి అన్నారు.ఆదివారం విజయపురిసౌత్‌లో సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మత్యకారులు గోపిరెడ్డిని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో పంటలు బాగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మైలపల్లి మల్లికార్జున, మైలపల్లి గోవిందు, చేపల చిట్టి, మైలపల్లి ఆనంద్, చొక్కా సత్యారావు, యజ్జల శ్రీను, కృష్ణ, రాజేష్, తాతారావు పాల్గొన్నారు.

## మంత్రి విడదల రజనీకి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకలూరిపేట పట్టణంలోని ఎన్నార్టీ రోడ్డు మార్గం పక్కన ఉన్న మంత్రి రజిని నివాస గృహంలో రాజేష్ నాయుడు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు కొద్దిసేపు సమావేశమై పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ షేక్ దరియావలి, పంగులూరి వెంగళ రాయుడు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

## పన్నెండో పంచవర్ష ప్రణాళిక - కేటాయింపులు -లక్ష్యాలు

(గత వారం తరువాయి...)

**11. ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన (ఐజిఎమ్‌యస్‌వై) :**
దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 19 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసున్న గర్భిణీ మరియు పాలిచ్చే మహిళలకు సహాయం చేయడానికి 2010లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు. ఈ పథకం క్రింద 6,000 రూపాయల నగదు, 3000 రూపాయల చొప్పున రెండు విడతలుగా అందిస్తారు. తర్వాత దీనిని ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకంలో విలీనం చేసారు.

**12. స్వావలంబన్ పెన్షన్ యోజన :**
అసంఘటిత రంగంలోని సీనియర్ సిటిజన్లను ఆర్థికంగా, సురక్షితంగా, స్వతంత్రంగా ఉండేలా చేయడానికి రిటైర్డ్ లైఫ్ కోసం పొదుపు అలవాటును ప్రోత్సహించడానికి ఈ పథకాన్ని 2010లో ప్రారంభించారు. ఈ పథకం కింద కనీస పెట్టుబడి సంవత్సరానికి 1000 రూ.ల నుండి గరిష్టంగా 12,000 రూపాయలు చెల్లించాలి. లబ్ధిదారునికి 60 సంవత్సరాల వయస్సు దాటిన తర్వాత పెన్షన్ వర్తిస్తుంది.

**13. రాజీవ్ గాంధీ - సబల యోజన పథకం :**
కౌమార బాలికల సాధికారత కోసం, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 1 ఏప్రిల్ 2011లో ఈ పథకాన్ని ప్రారంభించారు. 11 నుండి 18 ఏళ్ళ లోపు బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, లైంగిక ఆరోగ్యం, కుటుంబం మరియు పిల్లల సంరక్షణ గురించి అవగాహన కలిగించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**14. రాజీవ్ ఆవాస యోజన (ఆర్ఏవై) :**
ఈ పథకం జూన్ 2011లో అమల్లోకి వచ్చింది. పట్టణ పేదలకు గృహవసతి కల్పిస్తూ, భారతదేశాన్ని మురికివాడలు లేని దేశంగా మార్చడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ పథకం రెండు దశల్లో భాగంగా మొదట జూన్ 2011లో ప్రారంభించగా రెండవదశ పనులుఅమలు కాలం 2013-22గా నిర్ణయించారు.

**15. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (నేషనల్ రూరల్ లైవ్‌లీహుడ్ మిషన్-ఎన్ఆర్ఎల్ఎమ్) :**
పేదరికాన్ని రూపు మాపడానికి 2011లో ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిపై దృష్టి సారించి పేదరికాన్ని నిర్మూలించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**32. 11వ ప్రణాళిక యొక్క ప్రధాన ఇతివృత్తం ఏమిటి?**
ఏ. సత్వర, సమ్మిళిత వృద్ధిని సాధించడం
బి. సమ్మిళిత వృద్ధి
సి. స్థిరమైన వృద్ధి డి. సమగ్ర వృద్ధి
సమాధానం : ఏ

**33. 11వ ప్రణాళికను ఎవరు రూపొందించారు?**
ఎ. రఘురామన్ రాజన్ బి. కె.సి. పంత్
సి. మాంటెక్ సింగ్ అహ్లూ వాలియా
డి. మధు దండావతే
జవాబు : సి

**34. 11వ ప్రణాళిక లక్ష్య వృద్ధి రేటు, నమోదైన వృద్ధి రేటు కింది వానిలో**
ఎ. 9.5% & 8% బి. 9% & 8.1%
సి. 9% & 7.5% డి. 8.5% & 8%
జవాబు : బి

**35. సెకండరీ విద్యను ప్రోత్సహించడానికి ఏర్పాటైన 'రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**
ఎ. 2007 బి. 2008 ఏప్రిల్
సి. 2009 డి.2010 నవంబర్
జవాబు : సి

**36. ధనలక్ష్మీ పథకం ఏ ప్రణాళికలో ప్రారంభించారు?**
ఎ. 7వ ప్రణాళిక బి. 8వ ప్రణాళిక
సి. 10వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
జవాబు : డి

**37. భారతదేశపు ప్రత్యేక గుర్తింపు అథారిటీ మొదటి ఆధార్ కార్డును ఎపుడు రూపొందించింది?**
ఎ. 29, ఆగష్టు 2009 బి. 29, సెప్టెంబరు 2010
సి. 29 ఆగష్టు 2010 డి. 29 సెప్టెంబరు 2009
జవాబు : బి

**38. ఇందిరాగాంధీ జాతీయ వితంతువు ఫించను పథకం ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభమైనది?**
ఎ. 10వ ప్రణాళిక బి. 9వ ప్రణాళిక
సి. 12వ ప్రణాళిక డి. 11వ ప్రణాళిక
జవాబు : డి

**39. 11వ ప్రణాళికలో కింది ఏ రంగంపై అధిక వనరుల కేటాయింపు జరిగినది?**
ఎ. సాంఘిక సేవలు
బి. పరిశ్రమలు మరియు ఖనిజాలు
సి. సైన్స్ & టెక్నాలజీ
డి. వ్యవసాయం మరియు నీటిపారుదల
జవాబు : ఎ

### పన్నెండో పంచవర్ష ప్రణాళిక (2012-17)

| | |
|---|---|
| ప్రణాళిక వ్యవధి | : 2012-17 |
| ప్రణాళికా సంఘం అధ్యక్షులు | : మన్మోహన్ సింగ్, నరేంద్రమోడీ |
| ఉపాధ్యక్షులు | :మాంటెంగ్‌సింగ్ అహ్లూవాలియా |
| ప్రణాళికా వ్యూహం | : ఎల్‌పిజీ నమూనా |
| వృద్ధిరేటు లక్ష్యం | : 8% |
| సాధించిన వృద్ధి రేటు | : 6.7% |
| ప్రణాళిక ప్రధాన థీమ్ | : సత్వర, సుస్థిర మరింత సమ్మిళిత వృద్ధి |
| అంచనా వ్యయం | : రూ. 80,50,153 కోట్లు |
| వాస్తవిక వ్యయం | : రూ. 76,69,807 కోట్లు |

**12వ ప్రణాళిక- కేటాయింపులు :**

- ఈ ప్రణాళికలో అత్యధికంగా 34.7% సామాజిక సేవలపై కేటాయించారు. శక్తివనరులపై 18.8%, రవాణా, సమాచారం పై 15.7% గ్రామీణాభివృద్ధి పై 6.0%, మరియు 5.5% నిధులను సాగునీటిపై కేటాయించారు.

**12వ ప్రణాళిక - ఇతర లక్ష్యాలు :**

1. వృద్ధి రేటు సామర్థ్యాన్ని 9 నుండి 10%కి పెంచడం
2. నాణ్యమైన విద్య, వైద్య, ఉపాధి కల్పన
3. వ్యవసాయాభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామాల్లో మార్పు తేవడం
4. రవాణా సౌకర్యాలను విస్తరించడం
5. ఇందన వనరులను పెంచడం
6. సాంకేతిక, నవకల్పనల వృద్ధి
7. మార్కెట్లో సామర్థ్యాన్ని పెంచడం
8. పర్యావరణ పరిరక్షణ
9. వ్యవసాయేతర రంగాల్లో 50 మిలియన్ల ఉద్యోగాల సృష్టి
10. పాఠశాల నమోదులో లింగ మరియు సామాజిక అంతరాలను తొలగించడం
11. 0-3 సంవత్సరాల వయస్సు గల పిల్లల్లో పోషకాహార లోపాన్ని తొలగించడం
12. అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం

**12వ ప్రణాళిక - వివిధ పథకాలు, కార్యక్రమాలు :**

**1. జాతీయ ఆరోగ్యమిషన్:** పోషకాహార లోపం సంక్షోభాన్ని పరిష్కరించే లక్ష్యంతో 2013లో జాతీయ ఆరోగ్య మిషన్‌ను ప్రారంభించారు.

**2. స్వచ్ఛ భారత్ మిషన్:** 2 అక్టోబరు 2014 స్వచ్ఛభారత్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ పథకం దేశంలోని అన్ని గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2 అక్టోబరు 2019 నాటికి దేశంలో 100 మిలియన్లకు పైగా మలవిసర్జన రహితంగా మార్చే లక్ష్యంతో ప్రారంభించారు.

**3. మిషన్ ఇంద్రధనుష్ :** 25 డిసెంబరు 2014లో ఈ పథకాన్ని ప్రారంభించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు 12 రకాల ప్రాణాంతక వ్యాధులకు వ్యతిరేకంగా ఉచిత వ్యాక్సిన్‌లను అందించడం ఈ పథకం లక్ష్యం.

**4. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన :** ఈ పథకాన్ని 25 సెప్టెంబరు 2014లో ప్రారంభించారు. ఈ పథకం జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌లో భాగం. 2022 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోని పేద యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా నైపుణ్యాలను పెంచి, ఉపాధి అవకాశాలను కల్పించడం ఈ పథకం లక్ష్యంగా ఉంది.

**5. దీన్ దయాళ్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన :** ఈ పథకం 2016లో ప్రారంభమైనది. పట్టణ ప్రాంతాల్లో సంవత్సరానికి 0.5 మిలియన్ల పేదలకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ఆజీవిక్ స్థానంలో ఉంది. ఈ పథకం కింద ప్రభుత్వం రూ. 500 కోట్లు కేటాయించింది.

**6. దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ :** ఈ పథకం కింద ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన పేరుతో 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి కొత్త ఉప పథకాన్ని ప్రవేశపెట్టింది.

**7. పడే భారత్ - బడే భారత్ :** ఇది సర్వశిక్షా అభియాన్ పరిధిలో అమలు చేయబడుతున్న దేశవ్యాప్త కార్యక్రమం. దీనిని 2014లో మానవవనరుల శాఖా మంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించారు. పాఠ్య ప్రణాళిక 1,2 తరగతులలో చదవడం, వ్రాయడం మరియు పిల్లల్లో గణిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం.

**8. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - (అర్బన్) :** ఈ పథకం 25 జూన్ 2015లో ప్రారంభించబడినది. పట్టణ గృహాలకు డిమాండ్ మరియు సరఫరా మధ్య పెరుగుతున్న అంతరాన్ని తగ్గించే ఉద్దేశ్యంతో ప్రారంభించబడిన పథకం. 2022 నాటికి 2 కోట్ల ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రారంభించబడినది.

**9. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) :** గ్రామీణ ప్రాంతాల్లో 'అందరికీ ఇళ్ళు' అనే లక్ష్యాన్ని చేరుకోవటానికి అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పథకాన్ని ఏప్రిల్ 1, 2016లో ప్రారంభించారు. 2024 మార్చి నాటికి ప్రాథమిక సౌకర్యాలతో కూడిన 2.95 కోట్ల పక్కా గృహాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**10. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన :** ఈ పథకాన్ని 2016 ఫిబ్రవరిలో ఏర్పాటు చేసారు. ఇది పంట భీమా పథకం. పంటనష్టం జరిగినపుడు రైతులను ఆదుకోవటానికి ఏర్పాటు చేసిన పథకం.

**11. ప్రధానమంత్రి ఉజ్వల యోజన :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువున నివసిస్తున్న మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించేందుకు ఈ పథకాన్ని 2016లో ఏర్పాటు చేసారు.

**12. సుకన్య సమృద్ధి యోజన పథకం :** సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతా భావం పోగొట్టేలక్ష్యంతో 2015 జనవరిలో 'బేటీ బచావో-బేటీ పడావో' పాలసీని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగానే సుకన్య సమృద్ధి యోజనను కూడా ప్రారంభించింది. 10 సం.ల లోపు వయసున్న ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ ఖాతాను తెరవవచ్చు. ఇది ఒక ప్రభుత్వ గ్యారెంటీ స్కీమ్. ఖచ్చితమైన రిటర్న్స్ ఉంటాయి. వార్షిక వడ్డీరేటు 8%, ఒక ఆర్థిక సంవత్సరంలో కనిష్టంగా రూ.250/-నుండి గరిష్టంగా రూ. 1.5లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు అనగా నెలకు రూ. 12,500/-ల వరకు డిపాజిట్ చేయవచ్చు. 15 సం.ల పాటు ఇన్వెస్ట్ చేయాలి. మెచ్యూరిటీ కాలం 21 ఏళ్ళు. సెక్షన్ 80సి కింద ఆదాయ పన్ను మినహాయింపు ఉంటుంది.

**13. సంసద్ ఆదర్శ గ్రామ యోజన :** ఈ పథకం అక్టోబరు 11, 2014లో ప్రారంభించబడినది. ప్రతి పార్లమెంట్ సభ్యుడు సంవత్సరానికి ఒక గ్రామం చొప్పున దత్తత తీసుకుని అభివృద్ధి పరచడం ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. ప్రతీ పార్లమెంట్ సభ్యుడు 2024 నాటికి ఎనిమిది గ్రామాలను దత్తత తీసుకోవాలి.

**14. వనబంధు కళ్యాణ్ యోజన :** మానవ అభివృద్ధి సూచికలో గిరిజనులకు ఇతర వర్గాల మధ్య అంతరాన్ని తొలగించే లక్ష్యంతో ఈ పథకాన్ని 2014లో ప్రారంభించారు.

**15. స్కిల్ ఇండియా మిషన్ :** భారతీయ కార్మికుల నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ప్రారంభించిన పథకం. మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా జులై 2015లో ప్రారంభించబడినది.

**16. స్టార్టప్ ఇండియా :** యువ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక వ్యాపార ఆలోచనలను వృద్ధి చేయడంలో ఆర్థిక సహాయం అందించడం కోసం జనవరి 16, 2016లో ఈ పథకాన్ని ఏర్పాటు చేసారు. స్టార్టప్ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పన్ను రాయితీలను, మూడు సంవత్సరాల పాటు ఆదాయపన్ను మినహాయింపులను ప్రభుత్వం ప్రకటించింది.

**17. స్టాండ్-అప్-ఇండియా పథకం :** ఉత్సాహవంతులైన, ఔత్సాహిక యస్.సి., యస్.టి. మరియు మహిళలలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి 5 ఏప్రిల్ 2016లో ఏర్పాటు చేసారు. ఎలాంటి షూరిటీ లేకుండా 10 లక్షల నుండి 2 కోట్ల రూపాయల వరకు రుణ సహాయం అందించబడుతుంది.

**18. ప్రధానమంత్రి మాతృవందన యోజన :** ఈ పథకం 1 జనవరి 2017 నుండి అమల్లోకి వచ్చింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు శిశువుల పోషకాహార మరియు ఆరోగ్య స్థితిని పెంపొందించడం ఈ పథకం ముఖ్యోద్దేశ్యం. మెరుగైన పోషకాహార అవసరాలను తీర్చడానికి మరియు వేతన నష్టాన్ని పాక్షికంగా భర్తీ చేయడానికి నేరుగా రూ.5,000/-లను మూడు వాయిదాలలో గర్భిణీ స్త్రీలకు వారి బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది.

**19. రాష్ట్రీయ వయోశ్రీ యోజన :** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సీనియర్ సిటిజన్‌ల కోసం భౌతిక సహాయాన్ని మరియు సహాయక జీవన పరికరాలను అందించడానికి ఈ పథకాన్ని ఏప్రిల్ 1, 2017లో ప్రారంభించారు. పూర్తిగా కేంద్రప్రభుత్వంచే నిధులు సమకూర్చబడతాయి. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చు 'వయోవృద్ధుల సంక్షేమ నిధి' నుండి చెల్లించబడుతుంది. ఈ పథకం కింద సీనియర్ సిటిజన్‌లకు వారి శారీరక వైకల్యాన్ని బట్టి కింది సహాయాలు మరియు సహాయక జీవన పరికరాలు అందించబడతాయి.

1. వాకింగ్ కర్రలు (2) ఎల్బో క్రచెస్ (3) త్రిపాదలు / క్వాడ్ పాడ్‌లు (4) వినికిడి పరికరాలు (5) చక్రాల కుర్చీ (6) కృత్రిమ దంతాలు (7) కళ్ళద్దాలు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
## గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - భూకక్ష్య దీర్ఘవృత్తాకారంలో ఉన్నందున భూమి పరిహేళి స్థానంలో ఉన్నపుడు అధిక పరిమాణంలో సౌరశక్తి చేరుతుంది.
కారణం(ఆర్)-భూమిసూర్యునికి దగ్గరగా ఉంటుంది.
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాదు (ఆర్) నిజమైనది.
4. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.

**2. క్రింది వాటిని జతపరుచుము**

| ఉష్ణమాపకాలు | ప్రాంతాలు |
|---|---|
| 1. పైరో మీటర్ | ఎ. అత్యధిక ఉష్ణోగ్రత |
| 2. క్రయో మీటర్ | బి. అత్యల్ప ఉష్ణోగ్రత |
| 3. బర్డోలి ట్యూబ్ | సి. నావికులు ప్రయాణించే ప్రాంతాలు |
| 4. క్లినికల్ థర్మామీటర్ | డి. శరీర ఉష్ణోగ్రతలు |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**3. క్రింది వానిలో సరైన అంశాలను పరిశీలింపుము**
ఎ. భూమివైపు ప్రసరించే సౌరవికిరణంలో కేవలం 1/2000 మిలియన్ వంతు మాత్రమే భూమి ఉపరితాలన్ని చేరుతుంది.
బి. సూర్యగోళము భూమి కంటే 1.3 మిలియన్ రెట్లు పెద్దది.
సి. సూర్యుని వ్యాసము భూమి వ్యాసం కంటే 109 రెట్లు ఎక్కువ.
డి. సౌర స్థిరాంకము 1.94 గ్రా.కాలరీలు / చ.సెం.మీ/ని॥
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**4. క్రింది వానిలో సరికాని జత ఏది?**

| అక్షాంశము | పగటికాలము |
|---|---|
| 1. 0 | 12 గంటలు |
| 2. 66 1/2 | 24 గంటలు |
| 3. 68 | 2 నెలలు |
| 4. 90 | 6 నెలలు |

**5. సౌర స్థిరాంకము అనగా ఏమి?**
1. సౌరశక్తి భూమి గ్రహించటం వల్ల
2. ఒక చ.సెం.మీ. భూమి ఒక నిమిషానికి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణశక్తి.
3. సూర్యుని నుండి వెలువడే ఉష్ణశక్తి
4. వాతావరణం గ్రహించే సౌరశక్తి.

**6. ఊర్ధ్వ ఉష్ణోగ్రత విలోమ ప్రక్రియ సంభవించే భౌగోళిక ప్రాంతాలలో సరికానిది ఏది?**
ఎ. పర్వత నదీ లోయ ప్రాంతాలు
బి. పారిశ్రామిక పట్టణ ప్రాంతాలు
సి. సముద్ర తీర ప్రాంతాలు
డి. భూమధ్య రేఖ ప్రాంతాలు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి , డి

**7. భూమి పై ఉష్ణ సంతులనం ఎలా నిర్వహించ బడుతుంది? సరైన అంశాన్ని గుర్తించండి.**
1. భూమి పైకి హ్రస్వ తరంగాల రూపంలో వచ్చే సౌర వికిరణం మరియు భూమి నుండి దీర్ఘ తరంగాల రూపంలో వెలువడే భూవికిరణాల వల్ల
2. సౌరశక్తిని భూమి గ్రహించడం వల్ల
3. సౌరశక్తిని ధూళి కణాలు శోషించుకోవటం వల్ల
4. భూమి పైకి వచ్చే సౌరశక్తి పరావర్తనం చెందడం

**8. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - సౌరపుటాన్ని అధికంగానే గ్రహిస్తున్నప్పటికీ భూమధ్యరేఖ ప్రాంతాలు ఉప ఆయనరేఖ ప్రాంతాల కన్నా చల్లగా ఉండడానికి
కారణం (ఆర్) - ఆకాశం ఎప్పుడూ మేఘావృతమై ఉంటుంది.
1. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరేనవే మరియు (ఏ) కి (ఆర్) సరియైన వివరణ
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కి (ఆర్) సరియైన వివరణ కాదు

**9. క్రింది వాటిని జతపరుచుము**
1. వాతావరణంలో మేఘాలు ఎ. 25 యూనిట్‌లు
2. వాతావరణంలో దుమ్ము, ధూళి బి. 6 యూనిట్‌లు
3. భూమి మీద మంచు ప్రాంతాలు సి. 4 యూనిట్‌లు
4. పరావర్తనం చెందించబడే సౌర వికిరణం డి. 35 యూనిట్‌లు
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి

**10. సూర్యకిరణాలు భూమిని ఏరూపంలోచేరుకుంటాయి?**
1. దీర్ఘ తరంగాలు 2. అనుదైర్ఘ్య తరంగాలు
3. లఘు తరంగాలు 4. హ్రస్వ తరంగాలు




## సూర్యపుటం - ఉష్ణోగ్రత

**11. ఉష్ణోగ్రత విలోమ ప్రక్రియకు కావలసిన పరిస్థితులు**
ఎ. అతి శీతాకాలమై ఉండాలి
బి. దీర్ఘ రాత్రులై ఉండాలి
సి. గాలుల వేగం తక్కువగా ఉండాలి
డి. వాతావరణంలో తేమశాతం తక్కువగా ఉండాలి.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి,డి

**12. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - భూ జల భాగాలు ఉష్ణోగ్రత విభిన్నంగా స్పందిస్తాయి.
కారణం (ఆర్) -నీటి విశిష్టోష్ణంతో పోలిస్తే భూభాగాల విశిష్టోష్ణం తక్కువ.
1. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్), (ఏ)కు సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఆర్), (ఏ)కు సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**13. భూమి యొక్క ఆల్బిడో ఎంత?**
1. 31% 2. 54% 3. 35% 4. 61%

**14. ఉష్ణోగ్రత 'విలోమం'కు సరైన అంశాన్ని ఎంచు కొనుము.**
1. ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం.
2. వాయు నిమజ్జనం కారణంగా ఉష్ణోగ్రతలో మార్పు రావడం
3. వాయు వ్యాకోచం వల్ల ఉష్ణోగ్రతలో హెచ్చు స్థాయిలో తగ్గడం.
4. ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రతలో ఏర్పడే పెరుగుదల.

**15. సమోష్ణోగ్రతా రేఖలు అనగా**
1. అక్షాంశాలకు సమాంతరంగా ఉండేవి
2. ఒకే ఉష్ణోగ్రత గల ప్రదేశాలను కలుపునవి
3. ఒకే గాలి వ్యాకోచం గల ప్రదేశాలు
4. రేఖాంశాలకు సమాంతరంగా ఉండేవి

**16. దైనిక ఉష్ణోగ్రతా వ్యత్యాసంకు సరియైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఖండాంతర్గత ప్రాంతాలు సముద్రాల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వ్యత్యాసం ఉంటుంది.
బి. ఎత్తయిన ప్రాంతాలలో వాయుసాంద్రత తక్కువగా ఉంటుంది.
సి. ధృవ ప్రాంతాలు సూర్యపుటాన్ని ఎక్కువగా పరావర్తనం చెందించడం వలన తక్కువ వ్యత్యాసం
డి. ఎడారి ప్రాంతాలలో దైనిక ఉష్ణోగ్రత వ్యత్యాసం అన్ని ప్రాంతాల కన్నా ఎక్కువ.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**17. సముద్రాల కంటే భూ ద్రవ్యరాశులు త్వరగా వేడెక్కడానికి గల ప్రధాన కారణం?**
1. నీటి సాంద్రత, భూమి కంటే చాలా తక్కువగా ఉండడం.
2. భూమి మీద వృక్షాలు, సూర్యకాంతిని నేరుగా భూమి మీద పడకుఇడా నిరోధించడం.
3. నీటి విశిష్టోష్ణం కంటే భూమి విశిష్టోష్ణం చాలా తక్కువగా ఉండడం
4. జలాశయాల భాష్పీభవనం గాలి, తేమ చల్లబరచడం.

**18. సూర్యాస్తమయం తరువాత కూడా వాతావరణం కొంత వేడెక్కడానికి ప్రధాన కారణం**
1. ఆరోచరమైన సౌర వికిరణం వలన
2. అత్యధిక సంపీడన ఉష్ణం వలన
3. అల్పస్థాయి భౌమ వికిరణం వలన
4. భూమికి చెందిన రేడియోధార్మిక శక్తి వలన

**19. సాధారణ క్షీణతా క్రమం యొక్క అనువర్తనాలుకు సరియైన అంశాలను ఎంచుకొనుము.**
ఎ. ఎత్తయిన పర్వతాలలో మంచు ఏర్పడుతుంది.
బి. సాపేక్ష ఆర్ధ్రత పెరిగి వర్షం పడటానికి కారణం
సి. శాశ్వత హిమ స్థిరరేఖ ఏర్పడును.
డి. వేసవి విడుదులు ఏర్పడును.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**20. సౌరపుటాన్ని ప్రభావితం చేసే అంశాలు ఏవి?**
1. సూర్యకిరణాల వాలు / పతన కోణం / సూర్యకిరణాలు వంగడం.
2. పగటి సమయంలో మార్పులు రావడం
3. భూమికి, సూర్యునికి మధ్యగల దూరం
4. పైవన్నీయు

**21. భూమి ఉపరితలం నుండి పైకి వెళ్ళే కొద్దీ ఉష్ణోగ్రతలకు సంబంధించి సరైన అంశాన్ని ఎంచుకోండి.**
ఎ. 1 కి.మీ.కు 6.4 డిగ్రీల సెం. చొప్పున తగ్గును.
బి. 165 మీ.కి 1డిగ్రీ సెం. చొప్పున తగ్గును.
సి. 303 మీ.లకు 1.8 డిగ్రీల సెం. చొప్పున తగ్గును.
డి. 1000 మీ.లకు 6.4 డిగ్రీల సెం. చొప్పున తగ్గును.
1. ఎ,బి,సి మరియు డి 2. ఎ మరియు బి
3. ఎ,బి మరియు సి 4. బి మరియు సి

**22. ముంబాయి-నాగ్‌పూర్ ఒకే అక్షాంశం మీద ఉన్నప్పటికీ బొంబాయిలో తక్కువ ఉష్ణోగ్రతకు కారణం**
1. ఎత్తుగా ఉండడం వలన
2. సముద్ర సామిప్యం వలన
3. మేఘరహిత వాతావరణం వలన
4. ఖండాంత ప్రాంతం వలన

**23. భూగోళం యొక్క సగటు ఉష్ణోగ్రత**
1. 10 సెంటీ గ్రేడ్ 2. 20 డిగ్రీల సెంటీగ్రేడ్
3. 15 డిగ్రీల సెంటీగ్రేడ్ 4. 30 డిగ్రీల సెంటీగ్రేడ్

**24. క్రింది వాటిని జతపరుచుము**

| ఉష్ణోగ్రతలు | ప్రాంతాలు |
|---|---|
| 1. ప్రపంచంలో అత్యధిక | ఎ. రామగుండం |
| 2. భారత్‌లో అత్యధిక | బి. రెంటచింతల |
| 3. ఎ.పి.లో అత్యధిక | సి. జైసల్మేర్ |
| 4. తెలంగాణాలో అత్యధిక | డి. అజీజియా |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**25. భూమి, సముద్రాలు గ్రహించిన సౌరశక్తికి సంబంధించి అంశాలను ఎంచుకొనుము**
ఎ. వాతావరణం 64% సౌరశక్తిని విభిన్న ప్రక్రియల ద్వారా నష్టపోతుంది.
బి. ద్రవీభవన గుప్తోష్ణ ప్రక్రియ ద్వారా 23%
సి. వహన ప్రక్రియ ద్వారా 7%
డి. భూమి ఉపరితలం నేరుగా నష్టపోయేది 6%
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**26. ఉత్తరార్ధ గోళంలో అత్యంత వేడిగా ఉండే నెల ?**
1. జులై 2. జూన్ 3. మే 4. ఏప్రిల్

**27. క్రింది వాటిని జతపరుచుము**

| అత్యల్ప ఉష్ణోగ్రతలు | ప్రాంతాలు |
|---|---|
| 1. ఆంధ్రప్రదేశ్‌లో | ఎ. సీతాగొంది |
| 2. తెలంగాణాలో | బి. వోస్టక్ |
| 3. భారతదేశంలో | సి. లంబసింగి |
| 4. ప్రపంచంలో | డి. ద్రాస్ |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
4. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

**28. జైసల్మేర్, భోపాల్ ప్రాంతాలు ఒకే ఎత్తున, ఒకే అక్షాంశం మీద ఉన్నప్పటికీ జైసల్మేర్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవడానికి కారణం**
1. సముద్ర సామీప్యం 2. మేఘరహిత వాతావరణం
3. ఖండాంతర్గత ప్రాంతం 4. గాలులు వ్యాకోచం.

**29. భూమి సూర్యుని నుండి గ్రహించే ఉష్ణశక్తిని ఏమని పిలుస్తారు?**
1. సౌరశక్తి 2. సౌర వికిరణం
3. భూ వికిరణం 4. సూర్యపుటం

**30. భూమి ఏ ప్రక్రియ ద్వారా వేడెక్కుతుంది?**
1. భౌమ వికిరణం 2. సౌర వికిరణం
3. సూర్యపుటం 4. సౌరశక్తి

**జవాబులు :** 1)1, 2)2, 3)4, 4)3, 5)2, 6)4, 7)1, 8)3, 9)2, 10)4, 11)4, 12)1, 13)3, 14)4, 15)2, 16)4, 17)3, 18)1, 19)4, 20)4, 21)1, 22)2, 23)3, 24)2, 25)4, 26)1, 27)3, 28)2, 29)4, 30)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

## మర్రి రాజశేఖర్‌కి భోగి పండగ శుభాకాంక్షలు తెలిపిన మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట మేజర్ న్యూస్
ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌కి వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకలూరిపేట పట్టణంలోని లక్ష్మీపురంలోని మర్రి రాజశేఖర్ నివాసగృహానికి వెళ్లిన మల్లెల రాజేష్‌నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, నాయకులు పంగులూరి వెంగళ రాయుడు, గాలిబుచ్చయ్య, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్, 1వ వార్డు కౌన్సిలర్ తులం సుధాకర్, వేలూరు గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య తదితరులు రాజశేఖర్‌కి పండగ శుభాకాంక్షలు తెలియజేసినవారిలో ఉన్నారు.

## "పల్లె పిలుస్తోంది రా కదలి రా"



నాదెండ్ల మేజర్‌న్యూస్
చిలకలూరిపేట నియోజకవర్గం నా హిదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో లిమాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు భోగి మంటల్లో ఏపీ సమస్యలను తగలబెట్టిన నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యన్నారాయణ గ్రామ పార్టీ అధ్యక్షులు కమ్మ శ్రీనివాసరావు, ఐనవోలు రాధా, జంపని వీర వసంతరావు, బండారుపల్లి మస్తానరావు, నర్నె కోటయ్య స్వామి, చల్లా వీరయ్య, కమ్మ చిన్న శ్రీనివాసరావు, ఐటీడీపి నాదెండ్ల మండల అధ్యక్షులు చుండు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్ సైదాను ఘనంగా సత్కరించిన వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



చిలకలూరిపేట మేజర్ న్యూస్
జ్ఞానేశ్వర ఫౌండేషన్ మరియు సిఆర్ కాలనీ పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పార్కు నందు భోగిమంటల వేడుకలు మరియు ముగ్గుల పోటీలు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్ సైదా పార్కు అభివృద్ధికి మరియు పార్కులో అని చేసే ప్రతి కార్యక్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందు ఉంటున్నందుకు అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లంక ఆదిరెడ్డి, గుడికందుల సాంబశివరావు, ఘట్ట హేమ, డాక్టర్ కొల్లా సతీష్, గొంటూ శ్రీనివాస రెడ్డి, మానుకొండ శేషిరెడ్డి మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపంలో శ్రీ గోదాదేవి కళ్యాణం





చిలకలూరిపేట మేజర్‌న్యూస్
పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం ఆవరణలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీగోదాదేవి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కళ్యాణ మందిర సంఘం, దేవాలయ కమిటీ సభ్యులు విడదల రజినికి, మల్లెల రాజేష్‌నాయుడుకు స్వాగతం పలికారు. స్వామివారి శేషవస్త్రాలతో వేదపండితులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మల్లెల రాజేష్ నాయుడు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, ఆలపాటి వెంకట్రావు, పొట్టి శ్రీరాములు, రావికింది శ్రీనివాసరావు, మాజేటి నరేంద్రకుమార్, మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్, రామలింగేశ్వరరావు, పెన్నా సాంబశివరావు, కేవీఎస్ కృష్ణుడు, వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, మైనార్టీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, నాయకులు పంగులూరి వెంగళ రాయుడు, సింగారెడ్డి కోటిరెడ్డి, గాలి బుచ్చయ్య, బేరింగ్ మౌలాలి, తులం సుధాకర్, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, యడ్లపాడు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఘంటా శంకర్, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన యరపతినేని

## క్రీడలు మనిషికి ఆరోగ్యాన్ని ఇస్తాయి - సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన యరపతినేని
## పల్లెలు పండగ వాతావరణంతో కలకలాడుతున్నాయి

దాచేపల్లి మేజర్‌న్యూస్
దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలను గ్రామ పెద్దల సహకారంతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విచ్చేశారు. కబడ్డీ పోటీలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసాన్ని శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని సంక్రాంతి పండగ పురస్కరించుకొని ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు . ఈ కార్యక్రమంలో బొమ్మురవి శంకర శెట్టి జానకి రామయ్య, సుంకర శ్రీనివాసరావు సుంకర కృష్ణమూర్తి, రోళ్ల కోటేశ్వరరావు బత్తుల నాగేశ్వరరావు, శంకర్శెట్టి సుబ్బారావు, రోళ్ళ పెద్ద శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గోవింద్ శంకరను ఘనంగా సత్కరించిన కాపు సంఘం నాయకులు

చిలకలూరిపేట మేజర్ న్యూస్
చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలకు కాపు నాయకులకు రాష్ట్ర కాపు నాయకులకు ఆదివారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా భోజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలకు రాష్ట్ర కాపు జాయింట్ యాక్షన్ కమిటీ తరుపున జుసంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.. పండగ సందర్భంగా రాష్ట్ర కాపు నాయకులు గోవింద శంకర్ శ్రీనివాస్ కేక్ కట్ చేసి కాపు నాయకులకు పంచిపెట్టారు రాష్ట్ర అసెంబ్లీలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు నాయకులు మల్లెల శివ



నాగేశ్వరరావు, తోట శ్రీనివాసరావు, సాకిరి సుబ్బారావు, నాగార్జున, కొప్పురాజు కృష్ణారావు, తోట లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా

దాచేపల్లి మేజర్‌న్యూస్
గురజాల నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, తెలుగు వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. శాసన మండలి ప్రభుత్వవిప్ జంగా కృష్ణమూర్తి నూతన సంవత్సరంలో వచ్చే మొదటి పండుగ సంక్రాంతి అని ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.



## న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో భోగి వేడుకలు

వినుకొండ మేజర్‌న్యూస్
న్యాయవాద సంఘ కార్యాలయంలో భోగిమంట ఏర్పాటు చేసి భోగి వేడుకలను న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు. భోగి మంటను న్యాయవాద సంఘ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి ప్రారంభించగా, భోగి ముగ్గులను వేసి అలరించిన ఆడపడుచులకు ఏజిపి ఎం.ఎన్.ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కర్నాటి చెన్నకేశవరెడ్డి సీనియర్ న్యాయవాదులు పీజే. లూకా, ఎమ్. ఎలీషా బాబు, గరికపాటి సురేష్‌కుమార్, నీలం శేఖర్ బాబు, గంధం హరిప్రసాద్, గర్రె అనిల్, ఎంవి.అప్పారావు, జెట్టి తిరుపతిరావు, ముంద్రు చంద్ర,నేలపట్ల అశోక్ బాబు, దూళ్ల నాగరాజు, నలబోలు సోమశేఖర్, గాయత్రి, మహమ్మద్ ఖాసిం, ఏ.రామాంజనేయరెడ్డి, వెంకట రెడ్డి, కొత్తమాసు రమేష్, కోట పుష్పకుమార్ పలువురు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని తెలుగు సంస్కృతి యొక్క గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటూ పాతకు వీడ్కోలు, నూతన భావాలకు, కొత్తదనానికి ఆహ్వానం పలుకుతూ సంక్రాంతి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. హరిదాసులు ఆలపించిన గీతాలు అందరిని అలరించాయి.హరిదాసుని సంప్రదాయం ప్రకారం న్యాయవాదులు గౌరవించి సత్కరించారు.